ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16+4
మంగళవారం 8 మే 2018

## ఆడపిల్లలకు రక్షణ కవచమవ్వాలి

### జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు



చైతన్య ర్యాలీ నిర్వహిస్తున్న జేఎన్టీయూకే బృందం

**జేఎన్టీయూకే, మే 7:** ఆడ పిల్లలకు సమాజం రక్షణ కవచంలా ఏర్పడాలని జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు అన్నారు. లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు. వర్సిటీ ప్రాంగ ణం నుంచి భానుగుడి జంక్షన్ వరకు సోమవారం చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ మాట్లాడుతూ మహిళల పట్ల ఉన్న దృక్పథాన్ని మార్చుకోవాలని అన్నారు. అకృత్యాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ర్యాలీలో రిజిస్ట్రార్ సుబ్బారావు, యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు, ప్రోగ్రాం డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
తూర్పుగోదావరి
మంగళవారం
మే -8
2018
పేజీలు 12



కాకినాడలో..

ప్రజాశక్తి - కాకినాడ

బాలికలపై అత్యాచారాలకు పాల్పడిన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొఫెసర్ రామకృష్ణరావు అన్నారు. 'ఆడబిడ్డకు రక్షణగా నిలిచి కదులుదాం' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కాకినాడ జెఎన్‌టియుకె ప్రాంగణం నుంచి స్థానిక భానుగుడి జంక్షన్ వరకూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజం అడపిల్లకు రక్షణగా ఏర్పడి, ఆపదలోనున్న బాలికలను చేయూత నివ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెషర్ వివి.సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రసాదరాజు పాల్గొన్నారు.